౧౦

# ఒరుబుక్కింగు క్లార్కు పామిస్ట్రీ

(లేక)

# రయితు సమస్య

స్టేషను ప్లాట్ ఫారముమీదికి రైలొచ్చింది. రైలువచ్చిందీ అంటే అది ప్రయాణీకుల్లో కొత్తజీవం పోసిందన్నమాటే. కూర్చున్నవాళ్లు లేస్తారు. లేచినవాళ్లు నడుస్తారు. నడుస్తూన్న వాళ్ళు పరుగెడుతారు. నిజంగా ప్లాట్ ఫారంఅంతా ఒక్కసారిగా సచేతనమైపోతుంది.

ఆవచ్చింది కాకినాడకేసి వెడుతూవున్నబండి. అది చూచుకోడు వో చదువురాని మూర్ఖుడు. గుండె లవిసిపోయ్యేటట్టు పరుగెత్తుకొచ్చి "నిడదవోలుకు టిక్కెట్టండోయ్! బండి వెళ్లిపోతుందండోయ్" అని ఊబుక్కింగుక్రంతదగ్గర కేకవేస్తూ వున్నాడు. "కాదయ్యా! ఈబండి వెళ్లిపోవాలి!" అంటే వినడు. బుక్కింగు క్లార్కు టిక్కెట్టుఇవ్వడు. ఈ చదువురానిమూర్ఖుడు అరంధ్రాని కడ్డంగా నిల్చున్నాడు. చదువుకున్న వో క్రిస్టియను యువతి ప్లాట్ ఫారంమీదనుంచి పరుగెత్తుకుంటూవచ్చి "సార్! సార్!

దయచేసి మూడుటిక్కెట్లివ్వండి. కడియం, మెడపాడు, సామర్లకోట'' అని బుకింగు బొజ్జెదగ్గరకు చొరబడి, ఆ అడ్డంగావున్న మనిషినిచూచి "సార్! సార్! తప్పుకోండి'' అంది. వాడుఆపెద్దన్నయ్య తనకూడా ఓటిక్కెట్టు నివదనోలు కామెను తీసుకోమంటూ వెనక్కితగ్గేడు. ఆమె ముందుకువెళ్ళి "సార్! సార్! దయచేసి'' అంటూ చేయి బుకింగుబొత్తలోకి దూర్చి చూపు రైలుమీదకెట్టి 'వెళ్ళిపోతూందిబండి, సార్! వెళ్ళిపోతూందిబండి!' అంది. బుకింగుక్లార్కు ఆమె చేయి చూచి "ఎన్నిటిక్కెట్లు?'' అని అడిగేలో స్టేషన్లో గంటకొట్టేరు. గార్డు ఈలవేసేడు. బండిఅంతా ఇంజన్లాగుడు జేసుడు ధ్వనులు గావిస్తూవుంది.

రైతు పక్షనాయకుడు వొక ఉపాళంగా రయితునివతలకు లాగి 'వాళ్ళూ వాళ్ళూ అంతావొకటే- అంటే స్టేషన్మేష్టరూ, టిక్కెట్టుకలక్టరూ, బుకింగుక్లార్కూ- అందఱూ ఏకమే! నీ మాట వినేవాళ్ళెవరు? వెఱ్ఱిమొకమా! నీకేమైనా అన్యాయం జరిగిందని తోస్తే వ్రాతమూలకంగా రాసిబోర్డుఆఫ్ డైరక్టర్సుకు ఓపిటీషను పెట్టుకో, నేనున్నా నాలుగురోజుల్లో ఇంగ్లాండు పోతూ వున్నాను. అప్పుడికొశ్చన్ అక్కడ ఏజీటేట్టుచేసి నీగ్రీవెన్సు రిడ్రెస్సు అయ్యేటట్టుచూస్తాను'' అన్నాడు.

"ఈ రైలుపట్టాలు ఇంగ్లాండుదాకా పొయ్యాయి! వీటి తస్సాదియ్యా!'' అని పెద్దనవ్వు నవ్వాడురయితు. ప్లాట్ఫారం

మీాద బండీకి సైటుబెల్ వాయించాడు కూలీ. బుక్కింగు క్లార్కు టక్కుటిక్కుచప్పుడు టిక్కట్లకోసం రండోయి అన్నట్లు తనకాడచేసేడు. ఎవరిమట్టుకు వాళ్లు టిక్కట్లుచ్చుకొన్న వాళ్లు బండీ రావడంతోనే ఎక్కిపోయారు.

యువతి గుడ్లనీరు తిరిగిపోయినంత యిదికివచ్చేసేసి గేటమ్మట ప్లాట్ఫారంమీాదికిపోబోతూవుంటే టిక్కట్కలక్టరు 'టిక్కట్?' అన్నాడు. "ఉండండిసార్? టిక్కట్లు దొరకలేదు. బండి వెళ్లిపోతోంది" అంటూ దిక్కులేనట్లు ఆప్లాట్ఫారంమీాద నాలుగు వెలపులా నిరాశచూపులు చూసేస్తూవుంది.

"గార్డుతోచెప్పి ఎక్కు" అన్నాడు టిక్కట్కలక్టరు. బండి సగం ప్లాట్ఫారం దాటిపోయింది. గర్డుబండి ఆ దాటిపోయిన సగంలోనే వుండిపోవడంచేత గార్డు దొరికేటట్టులేదు. ఇంతకూ బండిలో టిక్కెట్టులేకుండా మటీ ఇద్దఱప్పుడే ఎక్కిపోయినారు. వాళ్లూ స్త్రీలే. వాళ్లూ క్రిస్టియన్ యువతులే. వాళ్లు ఊ తొంగి చూస్తూవున్నారు. "త్వరగా తీసుకురా!" అంటూవున్నారు.

అంతలో ఇదంతా స్టేషనుమాష్టరుచూసి ఈలేసి బండిని అమాంతంగా ఆపేశాడు. బండిలోవాళ్లంతా కదిలినబాడి ఆగిం దేమిటా అని తొంగిచూచేరు. ప్లాట్ఫారంమీాద యువతి, బుక్కింగుఆఫీసులోకి వెళ్ళి టిక్కెట్లు కొనుక్కుతెచ్చుకు తిరిగి బండియెక్కేదాకా బండినిల్చిపోవడం, అతి విడ్డూరంగా మహావిడ్డూరంగా కనుగొన్నారు. బండిలోకెక్కి యువతి తన

వాళ్లకు టిక్కెట్లుఅందిచ్చి ఆసీనమై పకపకానవ్వుతూ "సలాములు సలాములు" అంది స్టేషనుమాష్టరుతో.

నిడదవోలుకుటిక్కెట్టుఅడిగి నిరుత్తరుడైపోయిన చదువురాని మూర్ఖుడు ఆచర్యఅంతా చూస్తూ "ఆమెదానికి టిక్కెట్టిచ్చేశా. నాకిచ్చినోరుకారు." అనిఆనేసి వూరుకున్నాడు. వాడెక్కే బండిఏదో ఆబండి ఏవేంపుకు వెడుతుందో, దాని టైముఎప్పుడో కూడా వాడికి తెలీదు

తనకు టిక్కెట్టివ్వక ఆమెకెందుకు ముందు టిక్కెట్టిచ్చారనే ఆ చదువురాని మూర్ఖుని పంతం. వెంటనే కిటికీదగ్గరకు వెళ్ళి "ఇవ్వవయ్యా ! నాకూను టిక్కెట్టువొకటి నిడదవోలుకు" అని గట్టిగా అరిచాడు పొలంకేకలా!

"నీవు క్రిస్టియనువా?" అన్నాడు బుక్కింగుక్లార్కు. "ఆఁ" అన్నాడు మొండిగా ఆపల్లెటూరుమనిషి. "నీవు ఆడవానివా!" అన్నాడు. "ఆఁ"అన్నాడు. "నీవుయువతివా!" "ఆఁ". "అయితే పోయి స్టేషనుమేష్టరుతో చెప్పుకో ఆయనిస్తాడు టిక్కెట్టు" అన్నాడు బుక్కింగుక్లార్కు.

నిజమేఅనుకొని మనరయితు గేటుదాటి ప్లాటుఫారంమీదకు పోబోయేను. అక్కడ టిక్కెట్టుకలక్టరడ్డుతగిలి అడిగాడు టిక్కెట్. "ఏమయ్యా! టిక్కెట్టులేకుండా ఇాదాకా అబుల్లిని పోనిచ్చావు. నన్నెందుకు పోనియ్యవు?" అని వెట్టిగా ముదలకించాడు రయితు. "నీవు క్రిస్టియనువా?" అన్నాడు టిక్కెట్టు

కలక్టరు. "ఆఁ" అన్నాడు. "నీవు ఆడదానివా?" "ఆఁ" 'నీవు యువతివా?' 'ఆఁ'. "స్టుపిడ్! అంతంత మీసాలు మొహాన్నెట్టుకొని, నిలువెత్తు ములకాలకఱ్ర చేతపట్టుకొని, ముతక దుప్పటి మొలక్కట్టుకొని, గోనిసంచీమూటతో, కిర్రుచెప్పుజోడుతోవున్న నిన్ను ఎవ్వడైనా క్రిస్టియన్ యువతివని అనుకోవడానికి అవకాశంవుందటూ?! షో! అవతలవుండు. అక్కడాకనష్టం దగ్గతిస్తారు టిక్కట్లు. ఇచ్చేదాకా కాచుకుండు. అట్టే పిచ్చి కేకలు వెయ్యకు" అన్నాడు గవర్నరుగారిలా ఆటిక్కట్టుకలక్టరు.

అప్పటికప్పుడే నిడదవోలు కేసి హాయ్యేజనం పూటుకుంటూ వున్నారు స్టేషన్ షెడ్డులో. ఆగలాభామాచి వాళ్లంతా యీ కావుచుట్టూ గుమిగూడేరు. ఏటుంటి తగా యిదా అని అడిగారు. 'ఏమీ లేదు! మీ కెందుకునాగోడవ. మీరేం ఆర్చేవాకా తీర్చేవారా! పార్వతీ పరమేశ్వరులా! వినాయకబ్బమ్మలా! నేతిన్నగా స్టేషనుమాస్టరుగారికే సెప్పేసెయ్యాల' అని రణగొణ ధ్వని చేశేశాడు రయితు. లాభం లేకపోయింది.

రైతు ఇక, తననాయకుడుచెప్పిన మాటలమీద కామోసు అనుకుని, నాయకుణ్ణే ఆర్జీరాసి పంపేసెయ్యమని, తన వేలిముద్రకాగితం ఒకటి నాయకుడికిచ్చేసి తనవూరు వెళ్ళిపోయినాడు. రయితుల వేలిముద్రలువేసిన తెల్లకాగితాలంటే బ్లాంకు చెక్కుల్లా చెలామణీ అయిపోతాయి.

• • • •

Preference to ruling race
Even at the Booking case;
Ryots are not at all great
Even at the Ticket gate;
To illiterates grave injustice
Even in trains did not cease!

అని పెద్దక్షరాలతో ఎక్కడ చూచినా "దొంగ లున్నారు జాగ్రత్త" అన్నమాదిరిగా "తిరుపతి దర్శనార్థ సుక్షేత్రం-తగ్గింపురేట్లు" అన్న మోస్తరుగా, బాహాట ప్రచార ప్రదేశాల్లో సుద్దముక్కలతోనూ మసిబొగ్గులతోనూ కనబడిపోయినాయి, వెంటనే ప్రతిరైల్లోనూ ప్రతిస్టేషన్ గోడమీదను, ఎగాదిగా చూచి ఇంగ్లీషురాని వాళ్ళు పర్సట్టుగా తెలుసుకొంటున్నారు ఆరాసిన ముక్కల్లోని అర్ధము, రైతుకెక్కడా ఆఖరుకు రైళ్ళల్లో కూడా గౌరవంలేదని. ఇంకాచిత్రం ఏమిటంటే లెజిస్లేటివ్ కౌన్సిల్లో ప్రశ్నలడగబడ్డాయి. "ఎవరు ఆముగ్గురు యువతులు? ఎవరు ఈ రయితు? వాళ్లెంతవరకు చదువుకున్నారు? వీడెంతవరకు ఆస్తి పరుడు? ఆబుక్కింగు క్లార్కు పేరేమిటి! వాని మీద ఏమైనా హోంమెంబరుగారు చర్యతీసికున్నారా?" అని. సమాధానాలు కూడా వెంట వెంటనే వచ్చేసాయి. "ముగ్గురూ యువతులు కాదు. అందులో వొక్క ఆమెయే యువతి" అనీ "రయితు వేలిముద్ర రయితు" అని, మూడవ ప్రశ్నకు నోటీసు కావాలనీ, నాలుగవ ప్రశ్న ఎరైను కాదనీ.

ఇలాగ్గా లెజిస్లేటివ్ కవున్సిల్లో మన ఈ రయితు సమస్య ఓ ప్రక్కను గాలించబడుతూవుంటే, డిపార్టమెంటల్ ఎంక్వైరీలో రైల్వే అధారిటీస్ రెండోపక్క చెరిగేస్తు' వున్నారు.

ఏలాగూఅంటే—బోర్డుఆఫ్ డైరక్టర్సునుంచి కాయితం మెడ్రాసొచ్చింది. మెడ్రాసునుంచి కాయితం గోదారికొచ్చింది. అక్కడితో ఆగక అప్పటికప్పుడే ఆ బుక్కింగుక్లార్కు ట్రావెలింగు టిక్కెట్టు కలక్టరుగా ట్రాన్సఫర్ అయిపోవడంవల్ల బండిబండీకి తిరుగుతూవుంది. ఎందుకోసం? ఆ బుక్కింగుక్లార్కు యొక్క ఎక్స్ప్లనేషన్ కోసం—ఈ భారతఖండంలో రయితు అంటే సామాన్యుడుకాదురో అని ఎక్కడిటిక్కెట్టు కలక్టర్సు రయితులకు గడగడలాడ్డమే ఆ పదిరోజులూ.

♦ ♦ ♦ ♦

బుక్కింగుక్లార్కు తనవుద్యోగం వూడిపోయేటట్టుంది అనుకున్నాడు తనబసలో. బసఅంటే నీరు నిలిచేగట్టు క్రిందిపల్లంలో వో ఇసుక పిచిగ్గూడు అనుకోండి. ఎక్స్ప్లనేషను సరిగ్గా రాయబోతే రానే కలంకూడా తిరగదు అందులో—ఆ బసలో ఆలోచిస్తూ కూర్చున్నాడు. ఒక అరడజను ఎక్స్ప్లనేషన్లు తోచినయి ఆ బుర్రకు.

మొదటిది మహాబోల్డైంది లేండి. ఏమిటంటే అది—"నేనెవ్వరికీ ప్రిఫెరన్సు యివ్వలేదు. మూర్చబడ్డ రెండుచేతులూ


క్రంతలోకి వోకేపర్యాయం కూర్చబడ్డాయి. అంటే యువతి చేయీ రయితుచేయీ రెండూ వొకేమాదిరిగా కనిపించినవి. నేనవేకీ ప్రిఫెరెన్సు ఇవ్వలేను" అని అయితేగియితే కాన్సెపు రిఫ్లెక్ట్సు చేసికొన్నాడు. ఆ సంజాయిషీ సత్యకూరం అనితెలుసు కున్నాడు. "Her palm was fairer and sweeter" అనుకున్నాడు. "కూర్చబడ్డాయి" అన్నదానితరువాత పంక్తి కొట్టేసి యిలా వ్రాశాడు. "యువతియొక్క లేతపాటు చామన చాయ నన్నాకర్షించింది" అని వ్రాశాడు. ఆలా వ్రాస్తే తన కడుపుమీద తానే కొట్టుకోవడంకాదా అని వొక్కింత వితర్కించేడు. వితర్కించుకోని "లేతపాటూ చామనచాయ", మీద గీతపెట్టి, కింద [illegible]ంసపాదుకొట్టి, పైని వ్రాశాడు. "భాగ్యరేఖలు నన్ను ఆకర్షించినాయి" అని. వాటిపై నిక కలం నడవలేదు. తోచినంతా వ్రాసి ముక్కుసూటిగా తన సంజాయిషీ పంపించాడు. ఎవరు? బుక్కింగుక్లార్కు!

పైనుంచి అధికార్లు టెలిగ్రాం తీగమీదుగా లకోటా ప్రశ్న కొట్టారు. "Are you a palmist?" అని. "yes" అని తిరిగి జవాబు. వెంటనే పైఅధికారినుంచి "Alright! explanation accepted. Made permanent. Given grade," అని ఎక్స్ప్రెస్సువైరు!

దాంతో కౌన్సిలర్లనోళ్ళు కట్టబడ్డాయి. ఇంగ్లాండు వెళ్ళి వచ్చిన హేమాహేమీల ఎగురూ అణిగింది.

చదువురాని రైతు "ఏమైం"దని అడిగితే చదువుకున్న ప్రతీవాడు మగాడిలా చేతిబెత్తం తిప్పుకుంటూ ఒకటేమాట. 'Every man on this wide earth obliges first a fair palm. That's natural! That's natural!" అని. అది కాస్త తెనిగించి చెప్పండిబాబా అని రయితంటే చెప్పేవాడేడీ! ప్రతీవాడూ చప్పరించేసేవాడే!

?



| రచన | స్ఫురణ | తొలిప్రకటనము |
|---|---|---|
| 28-11-1936 | రాజమండ్రి | "వినోదిని"లో |